Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 326
పేజీలు : 3
సోమవారం 29.06.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




# ఒట్టేసి చెబుతున్నా

## మూసీ నది ప్రక్షాళన పూర్తి చేసి తీరుతా



- నల్గొండ నేలమీద కృష్ణా నది జలాలను పారిస్తా
- ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి



**టీ మీడియా, జూన్ 28, హైదరాబాద్ బ్యూరో :** ఆటంకాలు ఎదురైనా అధిగమించి మూసీ నది ప్రక్షాళన పూర్తి చేసి తీరుతానని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. "మూసీ నది ప్రక్షాళన చేయాలన్నది నా కల. ఒట్టేసి చెబుతున్నా మూసీ ప్రక్షాళన చేసి తీరుతా" అని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల నాటికి ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును నూటికి నూరు శాతం పూర్తి చేసి నల్గొండ నేలమీద కృష్ణా నది జలాలను పారిస్తానని ప్రకటించారు. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయడంతో పాటు డిండి ప్రాజెక్టును పూర్తి చేయడానికి సహకారాన్ని అందిస్తానని స్పష్టం చేశారు. నల్గొండ జిల్లా కనగల్ మార్కెట్ యార్డులో హ్యామ్ రోడ్ల నిర్మాణానికి పైలాన్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి ఆ తర్వాత నల్గొండ పట్టణానికి చేరుకుని తెలంగాణ పట్టణ ఆర్థిక, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ. 83 కోట్లతో చేపట్టనున్న తాగునీటి పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , అడ్లూరి లక్ష్మణ్ కుమార్తో పాటు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌జీ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. నల్గొండ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నివేదించిన ప్రతి పనినీ చేయడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు."మూసీ కాలుష్యం కారణంగా ఇబ్రహీంపట్నం, భువనగిరి, మునుగోడు, నల్గొండ ప్రజల పరిస్థితి దారుణంగా ఉంది. ప్రక్షాళన చేస్తామంటే కొందరు కడుపులో విషయం పెట్టుకుని మాట్లాడుతున్నారు. ఎవరు అడ్డుకున్నా మూసీ ప్రక్షాళన చేసి దేశానికే తలమానికంగా తీర్చిదిద్దుతాం. నల్గొండ జిల్లా ప్రజలకు విముక్తి కల్పిస్తా" అని చెప్పారు. 30 నెలల ప్రజా ప్రభుత్వ పాలనలో ఏం సాధించామన్న అంశంలో అసెంబ్లీ వేదికగా చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. తెలంగాణలో పదేండ్లలో వందేళ్ల విధ్వంసం జరిగిందని విమర్శించారు. గతంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వకపోగా ప్రజా ప్రభుత్వం లక్షలాది రేషన్ కార్డులు జారీ చేసింది. రాష్ట్రంలో 3.28 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ. 5 లక్షల చొప్పున అందిస్తున్నాం. భూమి లేని నిరుపేదలను ఆదుకోవడానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. రైతుల సంక్షేమం కోసం 30 నెలల్లో 1.56 లక్షల కోట్లను ఖర్చు చేసింది. 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రికార్డు సృష్టించాం. వందేళ్లుగా అపరిష్కృత ఎస్సీ వర్గీకరణకు శాశ్వత పరిష్కారం చూపించాం. కులగణన చేపట్టాం. 30 నెలల్లో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి యువకుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇన్ని ఉద్యోగాలు ఇవ్వలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ప్రవేశపెట్టాం. బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, సాయంత్రం స్నాక్స్ అందించే కార్యక్రమం చేపట్టాం. ఆరుట్లలో తెలంగాణ మోడల్ స్కూల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దాం. నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల నుంచి వందలాది మంది అంబేద్కర్లుగా తయారై రాష్ట్రాన్ని పాలించాలి. పిల్లల్లో నైపుణ్యాలను పెంచాలని స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు, ఐటీఐలను ఏటీసీలుగా మార్పు చేశాం" అని ముఖ్యమంత్రి గారు ఒక్కొక్కటిగా సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు."ఇవన్నీ చేశామంటే.. అది ప్రజా ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత. రికార్డు. ఇవి ప్రజా ప్రభుత్వం సాధించిన విజయాలు కాదా. ప్రజలు ఆలోచన చేయాలి" అని ముఖ్యమంత్రి కోరారు.

---

## మోదీ కేబినెట్‌లో మార్పులు- చోటు దక్కేది ఎవరికి?

# కేంద్ర మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధం!

**టీ మీడియా, జూన్ 28, ఢిల్లీ బ్యూరో :**

త్వరలో కేంద్ర కేబినెట్ పునర్వ్యవస్థీకరణకు రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందే మంత్రివర్గంలో మార్పులు ఉండొచ్చని ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు తెలిపాయి. ఈనెల 23న ప్రధాని నరేంద్రమోదీ, 25న హోం మంత్రి అమిత్ షా, రాష్ట్రపతి ద్రౌపదిముర్ముతో సమావేశం కావడంతో కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై ఊహాగానాలు జోరందుకున్నాయి. అవి మర్యాదపూర్వక భేటీలు అని చెబుతున్నప్పటికీ మంత్రివర్గ మార్పులపై చర్చ జరిగినట్లు భావిస్తున్నారు. సాధారణంగా జులై మూడోవారంలో పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమవుతాయి. దీంతో కేబినెట్ పునర్వ్యవస్థీకరణ కూడా జులైలో జరిగే అవకాశం ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ బిజీ షెడ్యూల్ ఆధారంగా కేబినెట్ విస్తరణ తేదీని ఖరారు చేయనున్నారు.

### యువ నేతలకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం

బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ నేతృత్వంలో కొత్త టీమ్‌ను ప్రకటించే సమయంలోనే కేంద్ర మంత్రివర్గంలోనూ మార్పులు ఉంటాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. యువ నేతలకు పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది. కొందరు మంత్రులకు పార్టీ బాధ్యతలు అప్పగించటంతోపాటు అలాగే పార్టీ బాధ్యతలు చ ూ న స్తు న్న కొందరిని మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయని సమాచారం. గతవారం కొందరు కేంద్ర సహాయమంత్రులతో బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ చర్చలు జరిపారు. ఇప్పటికే ఇద్దరు కేంద్రమంత్రులు పంకజ్ చౌదరి, హర్ష్ మల్హోత్రాకు ఉత్తర్?ప్రదేశ్, ఢిల్లీ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు.

### వారు కేంద్ర మంత్రి పదవుల నుంచి తప్పుకునే అవకాశం

ఇక, బీజేపీలో 'ఒక వ్యక్తికి ఒకే పదవి' నిబంధన ఉన్నందున వారు కేంద్ర మంత్రి పదవుల నుంచి తప్పుకునే అవకాశం ఉంది. కేంద్ర మంత్రులు జార్జ్ కురియన్, రవ్‌నీత్ సింగ్ బిట్టులను బీజేపీ రాజ్యసభకు తిరిగి నామినేట్ చేయలేదు. వారి పదవీకాలం జూన్ 21తో ముగిసింది. జార్జ కురియన్ ఇప్పటికే తన పదవికి రాజీనామా చేయగా, బిట్టు కొనసాగుతున్నారు. వచ్చే ఏడాది జరిగే పంజాబ్ ఎన్నికలపై దృష్టి సారించాలని ఆయనకు సూచించనున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నందున ఆ రాష్ట్రాలకు మోదీ కేబినెట్‌లో ఎక్కువ ప్రాధాన్యం కల్పించే అవకాశం ఉంది.



### బంగాల్‌లో ఎంపీలకు మంత్రివర్గంలో అవకాశం!

బంగాల్‌లో బీజేపీ ఘనవిజయం సాధించినందున అక్కడి ఎంపీలకు మంత్రివర్గంలో అవకాశం దక్కవచ్చని తెలుస్తోంది. అలాగే తృణమూల్ కాంగ్రెస్, శివసేన-యూబీటీ రెబల్ ఎంపీలకు కూడా స్థానం కల్పించవచ్చని సమాచారం. షిండే నేతృత్వంలోని శివసేనలో చేరిన యూబీటీ రెబల్ ఎంపీల్లో ఒకరికి క్యాబినెట్ హోదా దక్కవచ్చని ప్రచారం జరుగుతోంది. ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి బీజేపీలో చేరిన ఏడుగురు రాజ్యసభ ఎంపీల్లో ఒకరిద్దరికి కూడా కేబినెట్ చోటు దక్కే సూచనలున్నాయి. అయితే, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద వారిపై అనర్హత వేటువేయాలని ఆయా పార్టీలు కోరుతున్నందున లోక్‌సభ స్పీకర్ తీసుకునే నిర్ణయంపై వారి మంత్రి పదవులు ఆధారపడి ఉంటాయి.

అలాగే కొందరు మంత్రుల శాఖలు మారే అవకాశం ఉందని తెలుస్తోంది. 'నీట్' పేపర్ లీక్, జదీూజు డిజిటల్ మార్కింగ్ విధానంలో అక్రమాల ఆరోపణల నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఆయనను పూర్తిగా కేబినెట్ నుంచి తప్పిస్తారా లేక వేరే శాఖకు మారుస్తారా అనేది కొన్నిరోజుల్లో తేలే అవకాశముంది. కేంద్ర మంత్రులు హర్దీప్ పురి, దీ.నా.వర్మ పదవీకాలం నవంబర్‌లో ముగియనుండగా వారి విషయంలో అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. కొన్ని నెలల్లో కర్ణాటక, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ గవర్నర్లు థావర్ చంద్ గెహ్లాట్, మంగుభాయ్ పటేల్, లెఫ్టినెంట్ జనరల్ గురుమీత్ సింగ్ పదవీకాలం ముగియనుంది. దీంతో మంత్రివర్గం నుంచి తప్పుకోనున్న కొందరిని గవర్నర్లుగా నియమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

---

# పశ్చిమ్‌బెంగాల్ స్ఫూర్తిగా తెలంగాణలోనూ పోరాడాలి

## బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్



**టీ మీడియా, జూన్ 28, ఢిల్లీ బ్యూరో :**


మూడు రోజుల పర్యటన నిమిత్తం బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌సిన్హా హైదరాబాద్ చేరుకున్నారు. అనంతరం రంగారెడ్డి గ్రామీణ జిల్లా బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, సిద్దిపేట, మెదక్, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల బీజేపీ కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభించారు.

### వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పోరాడాలి

రాష్ట్రంలో విపక్షంలో ఉన్న బీజేపీ ప్రజాపోరాటాలు చేయాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌సిన్హా సూచించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పోరాడాలన్నారు. ప్రజాసేవ, పోరాటాల ద్వారానే అధికారంలోకి రాగలుగుతామని వెల్లడించారు. పార్టీని అధికారంలోకి తెస్తానని ప్రతి కార్యకర్త సంకల్పం తీసుకోవాలని సూచించారు. పశ్చిమ్‌బెంగాల్‌లో కార్యకర్తల సంకల్పం వల్లే ఘనవిజయం సాధించామని చెప్పారు. బెంగాల్ స్ఫూర్తిగా తెలంగాణలోనూ పోరాడాలని పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

---

# కేసీఆర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రజలు శాశ్వతంగా బహిష్కరించారు



- సీఎం రేవంత్ రెడ్డి

**టీ మీడియా, జూన్ 28, హైదరాబాద్ బ్యూరో**

వందల మంది చేసి త్యాగాలు చేసి తెలంగాణ సాధిస్తే ఆ త్యాగాన్ని బీఆర్ఎస్ వాళ్లు తమ ఖాతాలో వేసుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. పెట్రోల్ పోసుకుని అగ్గిపెట్టె తెచ్చుకోని వాళ్లు త్యాగాలు చేసినట్లు చెప్పుకున్నారని, పెట్రోల్ పోసుకుని ప్రాణార్పణం చేసిన శ్రీకాంత్‌చారి త్యాగాన్ని ఏమనాలని, ఏ పదవులు ఆశించకుండా ప్రాణాలు అర్పించిన వారివి త్యాగాలు కావా? అని ప్రశ్నించారు. నల్గొండలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నల్గొండ కార్పొరేషన్‌లో తొలిదశ తాగునీటి ప్రాజెక్టు పనులకు, రూ.83 కోట్లతో తొలిదశ తాగునీటి శుద్ధికేంద్రం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నాగార్జున డిగ్రీ కాలేజీలో ఏర్పాటుచేసిన సభలో సీఎం మాట్లాడారు.

### కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దీక్ష కూడా చేశారు

తెలంగాణ ఉద్యమ చరిత్ర తెలిసిన అందరికీ నల్గొండ చరిత్ర తెలుసన్న సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ కోసం తొలి దశ ఉద్యమంలో మంత్రి పదవిని త్యాగం చేసింది కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. మలి దశ ఉద్యమంలో మంత్రి పదవిని త్యాగం చేసిన వారు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అని తెలిపారు. నల్గొండ జిల్లా ప్రజలు గర్వంగా చెప్పుకునేలా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దీక్ష కూడా చేశారని అన్నారు.

### మళ్లీ పదవులు ఇచ్చేందుకు సిద్ధంగా లేరు

కేసీఆర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రజలు శాశ్వతంగా బహిష్కరించారని సీఎం అన్నారు. ఎంతోమంది త్యాగాలు చేసి రాష్ట్రాన్ని సాధిస్తే పదవులు మాత్రం కేసీఆర్ కుటుంబం అనుభవించిందని విమర్శించారు. పదేళ్లు పదవులు అనుభవించి రాష్ట్రాన్ని దోచుకున్నందుకు ప్రజలు బహిష్కరించారని, కేసీఆర్ కుటుంబానికి మళ్లీ పదవులు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా లేరని స్పష్టం చేశారు.

---

# తండ్రి బాధ్యత తీసుకోవాలి

- సీఎం చంద్రబాబు




**టీ మీడియా, జూన్ 28, అమరావతి బ్యూరో :**

జాతీయ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, విమానాశ్రయాలు, మార్కెట్లు వంటి రద్దీ ప్రదేశాల్లో పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు , అధికారులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ క్రమంలోనే తన క్యాంప్ కార్యాలయంలో పిల్లలకు సీఎం చంద్రబాబు పోలియో చుక్కలు వేశారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి ఆప్యాయంగా మాట్లాడారు. పిల్లలను ఎత్తుకుని చంద్రబాబు కొంతసేపు ఆడించారు. వారి ఆరోగ్య పరిస్థితి, వ్యాక్సినేషన్ వివరాలు తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల టీకాలను నిర్ణీత సమయానికి తప్పనిసరిగా వేయించాలని సూచించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారుల తల్లిదండ్రులుతో సీఎం మాట్లాడారు. పిల్లల పెంపకం భారంగా ఉంటుందా అని అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగానికి, ఉపాధికి వెళ్తున్న మహిళలు పిల్లల పెంపకంలో ఎలా సమన్వయం చేసుకుంటున్నారని అడిగారు. ఇంట్లో భర్త, మగవాళ్లు కూడా పిల్లల పెంపకంలో బాధ్యత తీసుకోవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. చిన్నారుల్ని కని, పెంచడం, వారి అలనాపాలనా చూసుకోవడం తల్లికి మాత్రమే పరిమితం చేయకూడదని తెలిపారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉంటే పిల్లల పెంపకంలో భాగస్వాములు అయ్యేవారని గుర్తుచేశారు. వారిని విలువలతో పెంచడంలో నాడు అమ్మమ్మలు, తాతయ్యలు, ఇతర కుటుంబ సభ్యులు ఎంతో ముఖ్యమైన పాత్ర పోషించేవారని గుర్తుచేశారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ చాలా బలమైనదని అలాంటి ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మళ్లీ రావాలని చంద్రబాబు తెలిపారు. సంతానాన్ని సమస్యగా, భారంగా చూసే విధానం పోవాలని చెప్పారు. సంతానం అంటే సంపద అనే పరిస్థితి వస్తోందని వెల్లడించారు. అందుకే ఇద్దరు అంత కంటే ఎక్కువ మంది పిల్లలు ఉండేలా ప్రభుత్వ పరంగా కూడా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ విషయంలో ముందుగా తల్లిదండ్రులకు అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడతున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు.

---

# సౌదీలో ఘోర హెలికాప్టర్ ప్రమాదం

## 14 మంది మృతి



**టీ మీడియా, జూన్ 28, ఢిల్లీ బ్యూరో :**

సౌదీ అరేబియాలో ఆదివారం ఘోర ప్రమాదం జరిగింది. హెలికాప్టర్ కూలిపోవడంతో 14 మంది మరణించారు. ఈ మేరకు సౌదీ ఇంధన శాఖ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం, ఉదయం 6 గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగిందని, మరణించిన వారందరూ సౌదీ పౌరులేనని ఆ ప్రకటన పేర్కొంది. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ హెలికాప్టర్ ప్రపంచంలోనే అతిపెద్ద చమురు సంస్థ అయిన 'అరామ్‌కో'కు చెందినదని, ఈ సంస్థలో సౌదీ అరేబియాకు అత్యధిక వాటా ఉందని సమాచారం.మరోవైపు, తూర్పు ఫ్రాన్స్?లో విమానం ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు స్థానిక వర్గాలు ఓ ప్రకటనలో పేర్కొన్నాయి. విమానంలో ప్రయాణిస్తున్న పైలట్?తో పాటు?, ఐదుగురు విద్యార్థులు, ఐదుగురు శిక్షకులు ఉన్నట్లు తెలుస్తోంది. స్కైడైవింగ్? యాత్రకు వెళ్తున్న ఒక బృందాన్ని ఈ విమానం తీసుకెళుతోందని స్థానికి మీడియా తెలిపింది. తదితర వివరాలు తెలియాల్సి ఉంది.

# జనసంద్రమైన స్వర్ణాల చెరువు



- మూడో రోజు రొట్టెల పండగ

**టీ మీడియా, జూన్ 28, నెల్లూరు :**
నెల్లూరు స్వర్ణాల చెరువు మూడోరోజూ భక్త జనసంద్రంగా మారింది. కీలక ఘటమైన గంధమహోత్సవం శనివారం అర్ధరాత్రి జరగ్గా జనం పెద్దఎత్తున తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో దర్గాకు వచ్చే దారులన్నీ రద్దీగా మారాయి. ఇవాళ సెలవు దినం కావడంతో బారాషాహీదుల దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఉద్యోగం, సంతానం, వివాహం రొట్టెలకు డిమాండ్ ఏర్పడింది. పలు స్వచ్ఛంద సంస్థలు భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశాయి.నెల్లూరు బారాషాహీద్ దర్గా రొట్టెల పండగకు పలువురు ఎమ్మెల్యేలు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలో బారాషాహీదులను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం తన తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఎమ్మెల్యే కావాలని కోరుతూ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దంపతులు రొట్టె వదిలారు. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ మరో రొట్టె పట్టుకున్నారు. 2029లో తన తమ్ముడు గిరిధర్ రెడ్డి ఎమ్మెల్యే కావాలని కోరుతూ రొట్టె వదిలినట్లు ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి తెలిపారు. బారాషాహిద్ దర్గా వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కొనియాడారు.

**కోర్కెలు నెరవేరాలని**
సంతానం కోసం, ఉన్నత చదువులు, గృహం కోసం ఇలా తమ కోర్కెలు నెరవేరాలని భక్తులు స్వర్ణాల చెరువు దగ్గరికి వస్తారు. చెరువులో స్నానం చేసి తమ కోరికలు తీర్చమని దేవుళ్లని వేడుకుంటారు. మరోవైపు కోరిక తీరిన వారు అందుకు గుర్తుగా రొట్టెలు తెచ్చి పంచిపెడతారు. ఆ రొట్టె అందుకున్న వారు తిరిగి తమ కోర్కెలు నెరవేరాక మళ్లీ రొట్టెలను పంచుతారు. ఈ ఆచారం చాలా సంవత్సరాలుగా కొనసాగుతోంది.

**రొట్టె తీసుకోవడం ఆనవాయితీ**
సంపద కావాలనుకునే వారికి ఒక రొట్టె, చదువు, ఉద్యోగం, సొంత ఇల్లు, ఆరోగ్యం, వివాహం, ఇలా ఎవరి కోరికలకనుగుణంగా వారు ఇక్కడ రొట్టె తీసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఒక ఏడాది ఇక్కడకు వచ్చి రొట్టె తీసుకొని కోరిక తీరిన తర్వాత కచ్చితంగా వచ్చి మళ్లీ రొట్టె విడిచి వెళ్లాలన్నది ఆచారం. అదేవిధంగా బారాషాహీద్‌లకు గలేఫ్‌లు, పూల చద్దర్లు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు.దర్గా పరిసర ప్రాంతాలు, ఘాట్లలో, పార్కింగ్ ప్రదేశాల్లో శానిటేషన్?కు అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బారికేడ్లు ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు కంట్రోల్ రూమ్?ను ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. పార్కింగ్ ప్రదేశాలు సులువుగా గుర్తించే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. స్వర్ణాల చెరువులో సోమశిల నుంచి నీటిని పెంచారు. రోజుకు మూడు సార్లు బ్లీచింగ్, నీటిలో క్లోరినేషన్ చేస్తున్నారు. 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా స్పెషలిస్ట్ డాక్టర్లతో కూడిన వైద్య బృందాలు, 108 అంబులెన్స్?లను అందుబాటులో ఉంచారు. నెల్లూరు రైల్వేస్టేషన్, బస్?స్టేషన్?ల నుంచి స్వర్ణాల చెరువుకు వచ్చేందుకు బస్ ?సర్వీసులను నడుపుతున్నారు.

**జల్లు స్నానాలకు ప్రత్యేక ఏర్పాట్లు**
రొట్టెల పండుగకు వచ్చే భక్తులు జిల్లాలోని కసుమూరు, ఏఎస్ పేట దర్గాలను సందర్శించే అవకాశం ఉన్నందున, ఆయా ప్రాంతాల్లో శానిటేషన్, త్రాగునీటి సౌకర్యం కల్పించారు. రొట్టెల పండుగకు వచ్చే మహిళలు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పరిశుభ్ర వాతావరణంలో స్నానాలకు టెంట్?లు ఏర్పాటు చేశారు. జల్లు స్నానాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వచ్ఛ మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు.

# శ్రీకాకుళం జిల్లాలో రోడ్డు ప్రమాదం

- ముగ్గురు మృతి



**టీ మీడియా, జూన్ 28, శ్రీకాకుళం :**
శ్రీకాకుళం జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జమీందార పుట్టుక జాతీయ రహదారిపై ఆగి ఉన్న ఆటోను లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బాధితులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులు గుజ్జు పుట్టుగకు చెందిన మురపాల పార్వతి, రాపాకు పుట్టుగకు చెందిన నర్తు పద్మమ్మ, ఇచ్ఛాపురం పురపరిది ఏఎస్ పేటకు చెందిన మండపల్లి తరినమ్మగా పోలీసులు గుర్తించారు. మృతదేహాలను పోస్ట్?మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ఈ ఘటనపై కవిటీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రెండు పోలియో చుక్కలు జీవితానికి రక్షణ



**టీ మీడియా, జూన్ 28, రామకృష్ణాపూర్;**
క్యాతనపల్లి మున్సిపాలిటీ పట్టణంలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్,కమిషనర్ మారుతి ప్రసాద్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడారు ప్రతి చిన్నారి ఆరోగ్యవంతంగా ఎదగాలంటే పోలియో నివారణలో ప్రతి తల్లిదండ్రి భాగస్వామి కావాలని కోరారు. భారతదేశం పోలియో రహిత దేశంగా నిలవడంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషించిందన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల్లో అవగాహన కల్పిస్తూ సేవలందిస్తున్న వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బందిని ఆయన అభినందించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో వారి సేవలు ఎంతో విలువైనవని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సాంబయ్య,భీమ మల్లేష్,సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, గాండ్ల సంపత్, ఆశావర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది , నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో మాదారంలో ఐదు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు



**టీ మీడియా,జూన్28,సింగరేణి(కారేపల్లి):**
కారేపల్లి మండలం మాదారం గ్రామపంచాయతీలో నెలకొన్న లోవోల్టేజ్ సమస్యకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చొరవతో పరిష్కారం లభించింది.గ్రామంలో విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు ఐదు ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేయగా,వాటిని ఆదివారం విద్యుత్ శాఖ ఏఈ వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఇటీవల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా గ్రామంలో తీవ్రంగా ఉన్న లోవోల్టేజ్ సమస్యను సర్పంచ్ అజ్మీర ఉమానరేష్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి ఐదు ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేయించారు.ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు పూర్తవడంతో గ్రామంలో విద్యుత్ వోల్టేజ్ సమస్య తగ్గి,ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుతుందని సర్పంచ్ తెలిపారు.సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్,గ్రామ పెద్ద బాగం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## హోటల్‌కెళ్లి ఇష్టంగా పునుగులు తిన్నారు

- ఇంటికెళ్లిన కాసేపటికే..



**టీ మీడియా, జూన్ 28, కాకినాడ :**
పునుగులు తిన్న తర్వాత సుమారు 50 మంది గ్రామస్తులు ఫుడ్‌పాయిజన్ కారణంగా హాస్పిటల్ పాలైన ఘటన కాకినాడ జిల్లాలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. కాజులూరు మండలం దుగ్గుదుర్రు గ్రామంలో కాక అనే హోటల్లో ఉంది. అయితే శనివారం సాయంత్రం ఆ హోటల్‌లో పునుగులు తిన్న సుమారు 50 మంది గ్రామస్తులు అస్వస్థతకు గురయ్యారు. వారంతా రాత్రి కడుపునొప్పి, వాంతులు విరేచనాలతో బాధపడ్డారు. దీంతో కుటుంబ సభ్యులు వారందనిరి గ్రామంలోని ప్రాథమిక చికిత్స కేంద్రానికి తరలించి అక్కడ చికిత్స అందించారు.వారిని పరీక్షించిన వైద్యులు సకాలంలో చికిత్స అందించడంతో వారంతా ప్రాణాయ పాయ పరిస్థితి నుంచి బయటపడ్డారు. అందరూ ఒకేసారి అస్వస్థతకు గురవ్వడానికి కారణంగా.. వారు తిన్న ఆహారమేనని వైద్యులు నిర్ధారించారు. ఇక ఈ విషయం తెలుసుకున్న కాకినాడ డీఎంహెచ్‌ఓ నాయక్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అక్కడున్న వైద్యులకు సూచించారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు అవసరం



**టీ మీడియా, జూన్ 28, ముదిగొండ :**
చిన్నారుల నిండు జీవితానికి పల్స్ పోలియో రెండు చుక్కలు ఎంతో అవసరమని వెంకటాపురం సర్పంచ్ కందుల బాలచందర్ అన్నారు. చిన్నారుల ఆరోగ్యకర మైన భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వెంకటాపురంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో 0–5సంవత్సరల పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ హాజరై చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఐదేళ్ల లోపు ఉన్న ప్రతి ఒక్క చిన్నారికి తల్లిదండ్రులు తప్ప నిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే, పిల్లల శారీరక, మానసిక ఉల్లాసానికి, వారి ఎదుగుదలకు ఆటపాటలు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్, ఆశ వర్కర్స్, పిల్లల తల్లి, తండ్రులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పంపిణీలు



**టీ మీడియా, జూన్ 28, పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా పెబ్బేర్ పట్టణంలోనీ 3వ వార్డు 12వ వార్డులలో రెవిన్యూ అధికారులు బిఎల్ఓ తో పాటు కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు వి దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డ్ కౌన్సిలర్లు సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి హరిశంకర్ నాయుడు మన్యం గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలల ఇంటి గృహప్రవేశం

- అంతలో ఊహించని ఘటన



**టీ మీడియా, జూన్ 28, మేడ్చల్ :**
అది వారి కలల ఇల్లు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత ఆ కొత్త ఇంట్లోకి అడుగుపెడుతున్నారు. బంధుమిత్రుల కోలాహలం, మంగళ వాయిద్యాల నడుమ గృహప్రవేశ వేడుక జరుగుతోంది. కానీ, ఆ సంతోషం క్షణాల్లో ఆవిరైపోయింది. ఊహించని విధంగా ఒక రౌడీ గ్యాంగ్ ఆయుధాలతో ఇంట్లోకి చొరబడి పిల్లలు, వృద్ధులు అని తేడా లేకుండా విచక్షణారహితంగా విరుచుకుపడ్డారు. ఈ ఘటన మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోడుప్పల్ దేవేందర్?నగర్?లో జరిగింది.

**ఇల్లు తమకు దక్కలేదనే కక్షతో**
అంబర్‌పేటకు చెందిన బండారి అనిత శ్యామ్‌రావు అనే మహిళ బోడుప్పల్ దేవేందర్ నగర్ పరిధిలో ఒక ఇల్లు కొనుగోలు చేశారు. ఆ ప్రాంతంలోనే తిరిగే ఒక గంజాయి బ్యాచ్, రౌడీ మూక సదరు ఇంటిని తమకు తక్కువ ధరకు విక్రయించాలని గతంలో అనితపై ఒత్తిడి తెచ్చింది. అందుకు ఆమె నిరాకరించారు. తమ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం గృహప్రవేశ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇల్లు తమకు దక్కలేదనే కక్షతో రగిలిపోయిన స్థానిక రౌడీ గ్యాంగ్, పథకం ప్రకారమే గృహప్రవేశం జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా ఇంట్లోకి చొరబడ్డారు.


**కంటికి కనిపించిన వారినల్లా చితకబాది**
ఇంట్లోకి దూసుకువచ్చిన దుండగులు అక్కడ శుభకార్యంలో ఉన్న వారిపై బూతుపురాణంతో విరుచుకుపడుతూ, కంటికి కనిపించిన వారినల్లా చితకబాదారు. అడ్డువచ్చిన మహిళలు, చిన్నారులు, వృద్ధులని కూడా చూడకుండా విచక్షణారహితంగా దాడికి తెగబడ్డారు. ఈ హఠాత్పరిణామానికి భయంతో కేకలు వేస్తూ అక్కడున్నవారు భయంతో పరుగులు తీశారు. ఈ దాడిలో పలువురికి తీవ్ర గాయాలు కాగా, బాధితులను వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించామని స్థానికులు వెల్లడించారు.

**సోషల్ మీడియాలో పోస్ట్**
గృహప్రవేశ కార్యక్రమానికి హాజరవుతూ పక్కనే నివసించే ఓ వ్యక్తి ఈ దౌర్జన్యాన్ని చూసి, ఘటనకు సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన రౌడీ మూక సదరు వ్యక్తి కారును పూర్తిగా ధ్వంసం చేసి ఆయన ఇంటిపైకి కూడా దాడికి యత్నించారు. ఆ సమయంలో మొబైల్‌లో వీడియో తీసిన మరో స్థానిక వ్యక్తిపై కూడా దుండగులు భౌతిక దాడికి దిగారు.

**పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు**
ఈ ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వెల్లడించారు. ఈ దాడికి పాల్పడిన వారిలో ఇప్పటికే 8 మందిని గుర్తించామని మేడిపల్లి సీఐ జలంధర్ రెడ్డి వివరించారు. వారిలో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు. పరారీలో ఉన్న మిగిలిన ఆరుగురి కోసం 3 ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నామని వెల్లడించారు. ఈ పోలీస్? స్టేషన్? పరిధిలో ఇప్పటికే 23 మందిపై రౌడీ షీట్లు ఉన్నాయని, ఇప్పుడు వాటిని పునఃసమీక్షిస్తున్నామని చెప్పారు. అవసరమైతే ఈ దాడికి పాల్పడిన వారందరిపై రౌడీ షీట్స్ తెరుస్తామన్నారు.శుభకార్యంలో చొరబడి ఇంతటి దారుణానికి ఒడిగట్టిన గంజాయి బ్యాచ్‌పై, రౌడీ మూకలపై పీడీ యాక్ట్ నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని దేవేందర్ నగర్ కాలనీవాసులు, బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ వైఖరి మారలేదు

- వైఎస్సార్సీపీపై మంత్రుల ఆగ్రహం



**టీ మీడియా, జూన్ 28, అమరావతి బ్యూరో :**
అమరావతిలో వైఎస్సార్సీపీ నేతల పర్యటన తీవ్ర ఉద్రికత్తలకు దారితీయడంపై కూటమి మంత్రులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజధానిలో అలజడి సృష్టించి, రైతుల మధ్య చిచ్చు పెట్టడానికే వైఎస్సార్సీపీ కుట్రలు పన్నుతోందని మండిపడ్డారు. రాజధానిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్ అండ్ కో అమరావతిపై విషం చిమ్ముతున్నారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. అందుకే వైఎస్సార్సీపీ రౌడీ మూకలు రాజధాని అమరావతిలో అల్లర్లు సృష్టించేందుకు కుట్రలు పన్నారన్నారు. ఆ పార్టీ కుట్రల్ని అమరావతి రైతులు తిప్పికొట్టారని తెలిపారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో రాజధాని రైతులను అక్రమ కేసులు, వేధింపులతో హింసించారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు ఏ మొహం పెట్టుకుని వైఎస్సార్సీపీ నేతలు రాజధానికి వెళ్తారని ప్రశ్నించారు. అమరావతికి చట్టబద్ధత కల్పించామని రాజధానిలో పనులు శరవేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు. జగన్ ఇంకా మావిగన్ అంటూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ వైఖరిలో ఏ మాత్రం మార్పు లేదన్నారు. అమరావతి దేవతల రాజధాని అని, జగన్ ఎన్ని కుట్రలు పన్నినా ఏం చేయలేరని స్పష్టం చేశారు.

**అమరావతిలో పర్యటించే నైతిక హక్కు లేదు**
రాజధాని అమరావతి రైతులు మధ్య చిచ్చు పెట్టాలన్న వైఎస్సార్సీపీ కుట్రలు భగ్నమయ్యాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. రౌడీలు, గూండాలను వెంటవేసుకొచ్చి అమరావతి రైతులపై దాడులకు తెగబడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధానిని మార్చేస్తాం అన్న వైఎస్సార్సీపీకి అమరావతిలో పర్యటించే నైతిక హక్కు లేదని అనగాని స్పష్టం చేశారు.

**మావిగన్ అంటూ జగన్ మరో నాటకానికి తెర లేపారు**
కూటమి ప్రభుత్వంలో శరవేగంగా జరుగుతున్న అమరావతి అభివృద్ధిని చూసి ఓర్వలేకే జగన్ మావిగన్ అంటూ మరో నాటకానికి తెర లేపారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. కుట్ర పన్ని అల్లర్లు సృష్టించడానికి గొడ్డలి పార్టీ కొత్త ప్రయత్నాలు చేస్తోందని పేర్కొన్నారు. రాజధాని ప్రాంతానికి తీరని అన్యాయం చేసిన వైఎస్సార్?సీపీ నాయకులు మళ్లీ ఏ మొహం పెట్టుకుని పర్యటనలు చేయటానికి సిద్ధపడ్డారో అర్థం కావడం లేదన్నారు. ప్రజల్లో సానుభూతి కోసం తెర లేపిన వైఎస్సార్?సీపీ బూటకపు పర్యటనలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.

**రాజకీయ ముసుగు నేరాలను ఉపేక్షించం**
అమరావతిపై కుట్రల ముసుగులో మళ్లీ మోసగించాలని చూస్తే సహించేది లేదని విద్యుత్?శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హెచ్చరించారు. మూడు రాజధానుల పేరిట రాష్ట్రాన్ని నాశనం చేసిన వైఎస్సార్సీపీ నేతలను నిన్న అమరావతి మహిళలు, రైతులు ప్రజా తిరుగుబాటుతో తరిమికొట్టారన్నారు.
అధికారం కోల్పోయి మతిస్థిమితం లేక కొత్త నాటకాలాడుతున్నారని ధ్వజమెత్తారు. రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారిని ప్రభుత్వం ఉపేక్షించదని, ఇదే వైఖరి కొనసాగితే వైఎస్సార్సీపీ రాష్ట్రంలో అడుగుపెట్టే అర్హత కూడా కోల్పోవడం ఖాయమని స్పష్టం చేశారు.

# అభివృద్ధి, సంక్షేమం ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**టీ మీడియా, జూన్ 28, పాలేరు :**అభివృద్ధి, సంక్షేమం ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గం లో ఆదివారం నేలకొండపల్లి మండలంలోని గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. నేలకొండపల్లి మండలం అప్పలనర్సింహాపురం నుండి గంద్రాయి వరకు రూ. 3 కోట్ల10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రహదారి నిర్మాణ పనులకు, సుమారు రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నూతన చేప్టనున్న కొరట్లగూడెం గ్రామపంచాయతీ కార్యాలయాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రాజారాంపేటలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు.
ఆ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా అందించడంతో పాటు, మౌళిక వసతుల కల్పన కు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు నచ్చి, మెచ్చి ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల అభ్యున్నతే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి సంక్షేమ పథకం నేరుగా పేద ప్రజల గుమ్మం చేరేలా పారదర్శకంగా అమలు చేస్తున్నామని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు సుమారు రూ. 63 వేల కోట్ల మేర వడ్డీ లేని రుణాలను మంజూరు చేసి ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు. మహిళల స్వయం ఉపాధి కోసం పెట్రోల్ బంకుల కేటాయింపుతో పాటు, నేలకొండపల్లి మండలంలోని మహిళా సంఘాలకు త్వరలోనే ఒక రైస్ మిల్లును మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో తొలిసారిగా డ్వాక్రా మహిళలకు రైస్ మిల్లును అందించిన ప్రభుత్వం ఇదేనని పేర్కొంటూ, భవిష్యత్తులో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మహిళా సంఘాలకు రైస్ మిల్లులు మంజూరు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నాణ్యమైన సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహాలను అందిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే మొదటి విడత ఇళ్లను మంజూరు చేశామని, రెండో విడత కొనసాగుతోందని, అనంతరం మూడవ, నాలుగో విడతలకూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు.
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కేవలం మంజూరు పత్రాలు ఇవ్వడమే కాకుండా, ఇంటి నిర్మాణం ఏ దశలో ఉంటే ఆ దశకు అనుగుణంగా ప్రతి సోమవారం నిధులను ఎలాంటి లంచాలకు తావులేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమే అని స్పష్టం చేశారు.ప్రజల విశ్వాసంతో ఏర్పడిన ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం, మహిళల సాధికారత, రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని, గతంలో ప్రజలు సరైన తీర్పు ఇచ్చినట్లే భవిష్యత్తులో కూడా అభివృద్ధి, సంక్షేమాన్ని బలపరిచే ప్రభుత్వానికే ప్రజలు మద్దతు ఇస్తారనే పూర్తి విశ్వాసం తమకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు, అశ్వారావుపేట, పినపాక, భద్రాచలం ఎమ్మెల్యే లు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎంగా త్రిష..?

- బాంబ్ పేల్చిన మాజీ మంత్రి



**టీ మీడియా, జూన్ 28, చెన్నై :**
ఎంతైనా అది తమిళనాడు కదా. అక్కడ ఏదైనా సాధ్యమే! నిన్న మొన్నటి వరకు వెండితెరపై దళపతి విజయ్ పక్కన డ్యూయెట్లు పాడిన త్రిష.. త్వరలోనే డిప్యూటీ సీఎం సీట్లో కూర్చోబోతున్నారట. సీఎం విజయ్ పక్కన అధికారికంగా కొలువుదీరబోతున్నారట. ఏమో గుర్రం ఎగరావచ్చు! రేపొద్దున తమిళనాడు సెక్రటేరియట్‌లో దళపతి విజయ్ పక్కన.. నటి త్రిష డిప్యూటీ సీఎంగా కూర్చున్నా కూర్చోవచ్చు! ఈ ఊహాగానాలు చేస్తున్నది మరెవరో కాదు ప్రతిపక్ష అన్నాడీఎంకే పార్టీ నేతనే.మొన్నీమధ్య ఢిల్లీలో తమిళనాడు ప్రభుత్వం తరఫున ప్రత్యేక ప్రతినిధిగా కర్నాటకకు చెందిన ప్రముఖ సినీ నిర్మాత, కేవీఎన్ ప్రొడక్షన్స్ అధినేత వెంకట నారాయణను సీఎం విజయ్ నియమించారు. విజయ్ సినిమా జన నాయగన్‌ను నిర్మించినందుకే, పక్క రాష్ట్ర పౌరుడికి తమిళనాడు తరఫున అత్యంత కీలకమైన నామినేటెడ్ పోస్ట్ కట్టబెట్టారంటూ పెద్ద ఎత్తున వివాదం రాజుకుంది. 8 కోట్ల మంది ఉన్న తమిళనాడులో ఢిల్లీకి పంపడానికి ఒక్క తమిళుడు కూడా దొరకలేదా అంటూ ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.దీన్ని టార్గెట్ చేస్తూ అన్నాడీఎంకే మాజీ మంత్రి ఉదయకుమార్ ఓ కామెంట్ చేశారు. సీం విజయ్ కేవలం తన స్నేహాలకు, సినీ బాంధవ్యాలకే ప్రభుత్వ ఉద్యోగాలు, పెద్ద పెద్ద పదవులు కట్టబెడుతున్నారు, ఇదే పద్ధతి కొనసాగితే.. రాబోయే రోజుల్లో మేడం త్రిషను ఉపముఖ్యమంత్రి చేసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు అంటూ సంచలన కామెంట్స్ చేశారు.ముఖ్యమంత్రి విజయ్ పరిపాలనను, ఆయన తీసుకుంటున్న నిర్ణయాలను ఎండగట్టే క్రమంలో.. ప్రతిపక్షాలు ఏకంగా విజయ్ క్రేజీ కాంబినేషన్ అయిన త్రిష పేరును తెరపైకి తెచ్చాయి. స్నేహాల కోసమే పదవులు ఇస్తుంటే.. రేపు త్రిషకు ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చినా ఇస్తారంటూ ఉదయ్ కుమార్ చేసిన పొలిటికల్ సెటైర్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది స్టేట్‌గా మారింది. అన్నాడీఎంకే చేసిన ఈ 'డిప్యూటీ సీఎం త్రిష' కామెంట్స్‌పై అటు విజయ్ పార్టీ టీవీకే శ్రేణులు ఎలా రియాక్ట్ అవుతాయో చూడాలి.

## ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రానికి ప్రహరీ గోడ నిర్మాణానికి శ్రీకారం



**టీ మీడియా,జూన్28,సింగరేణి(కారేపల్లి):**
కారేపల్లి మండలం విశ్వనాథపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రానికి రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడ పనులను ఆదివారం గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాటాడుతూ ఆరోగ్య ఉపకేంద్రానికి రక్షణతో పాటు పరిసరాల భద్రత,పరిశుభ్రత మెరుగుపడేలా ఈ ప్రహరీ గోడ ఉపయోగపడుతుందని తెలిపారు.నిర్మాణ పనులను నాణ్యతతో,వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొగ్గారపు ముఖర్జీ,చిన్న నాయక్,సుజాత,తాత ఉపేందర్‌రావు,గ్రామ పెద్దలు సూరపురెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి,వల్లభనేని ప్రభాకర్‌రావు,వెంకట్,బొల్లు శ్రీను,కొత్త భద్రయ్య,పంచాయతీ సిబ్బంది హుస్సేన్,జాను తదితరులు పాల్గొన్నారు.

# బడుల్లో 1, 2 అంటే కష్టమే

- తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు!

**టీ మీడియా, జూన్ 28, అమరావతి బ్యూరో :**



ప్రభుత్వ పాఠశాలల్లో కొన్నిచోట్ల మరుగుదొడ్ల సమస్య నెలకొంది. కొన్ని చోట్ల విద్యార్థులకు సరిపడా లేకపోవడం, మరికొన్ని చోట్ల నిర్వహణ కరవై పాడవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి వాటిని మరమ్మతులు చేసి, ఉపయోగంలోకి తేవడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. మౌలిక సదుపాయాలు కల్పించేందుకు వైఎస్సార్సీపీ సర్కార్?లో చేపట్టిన పనులు చాలా చోట్ల ఇప్పటికీ పూర్తికాక విద్యార్థులు అవస్థ పడుతున్నారు.
కొత్తగా ఆదర్శ ప్రాథమిక పాఠశాలల విధానాన్ని తీసుకొచ్చారు. సమీపంలోని ప్రాథమిక తరగతులను కలిపి ఒకేచోట ఎక్కువ మంది పిల్లలతో వీటిని ప్రారంభించారు. విద్యార్థుల సంఖ్య ఒక్కసారి పెరగడంతో ఇలాంటి చోట్ల మరుగుదొడ్ల సమస్య ఏర్పడుతుంది. కొన్నిచోట్ల నీటి సమస్య కారణంగా మరుగుదొడ్లున్నా ఉపయోగం లేకుండా పోయింది.కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులోని మాచాని సోమప్ప బాలికల ఉన్నత పాఠశాలలో 3358 మంది విద్యార్థులు ఉన్నారు. ఇక్కడ ఉన్న 40 మరుగు దొడ్లలో 20 మాత్రమే వినియోగానికి అనువుగా ఉన్నాయి. మరుగుదొడ్ల సమస్య కారణంగా ఇక్కడ విరామ సమయాన్ని పెంచాల్సి వస్తోంది.శ్రీకాకుళం జిల్లా హిర మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 386 మంది విద్యార్థులు ఉండగా బాలురు, బాలికలకు నాలుగేసి చొప్పున 8 మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి. బాలురు వినియోగిస్తున్న మరుగుదొడ్లలో ఆకతాయిలు పైపులైన్లు విరగ్గొట్టడంతో అత్యవసర సమయంలో వారు ఆరు బయటకు వెళ్లాల్సి వస్తోంది.శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బారువ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు కొన్ని సంవత్సరాలుగా అవస్థలు పడుతున్నారు. ఇక్కడున్న పాతవాటిని తొలగించి, కొత్తవి నిర్మించేందుకు వైఎస్సార్సీపీ సర్కార్?లో పనులు చేపట్టినా అవి పూర్తి కాలేదు. ఇక్కడ 335 మంది విద్యార్థులుండగా వీరిలో 79 మంది బాలికలున్నారు. 550 మంది విద్యార్థులున్న కాకినాడ జిల్లా రౌతులపూడి పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో పది మరుగుదొడ్లే ఉన్నాయి. విద్యార్థుల సంఖ్య ఆధారంగా మరో నాలుగు నిర్మించాల్సిన అవసరం ఉంది. నిబంధనల ప్రకారం 40మంది బాలురకు ఒకటి, 25మంది బాలికలకు ఒకటి చొప్పున మరుగుదొడ్లు నిర్మించాలి. నిర్మాణాలు పూర్తయిన తర్వాత విద్యార్థుల సంఖ్య పెరిగినా కొత్తవి మంజూరు చేయడం లేదని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. కొన్నిచోట్ల మరుగుదొడ్లకు నీటి వసతి ఉండటం లేదు.

**9వేల నిర్మాణాలకు చర్యలు**

ఏపీ వ్యాప్తంగా పలు పాఠశాలల్లో 9226 మరుగుదొడ్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు పాఠశాల మౌలిక సదుపాయాల కల్పన కమిషనరేట్ చర్యలు చేపట్టింది. వైఎస్సార్సీపీ సర్కార్?లో చేపట్టి నిలిచిపోయినవి, మరమ్మతులు చేయాల్సినవి 8293 మరుగుదొడ్లు ఉన్నట్లు గుర్తించింది. అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తి చేయడంతో పాటు మరమ్మతులు అవసరమైన చోట ఆ మేరకు పనులు చేయనున్నారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో కొత్తగా 933 మరుగుదొడ్లు నిర్మించనున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో పనులు చేపట్టేందుకు కమిషనరేట్ సిద్ధమైంది.



## చిన్నారెడ్డి పుట్టినరోజు సంబరాలు

**టీ మీడియా, జూన్ 28, వనపర్తి బ్యూరో :**
వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటంలా అనునిత్యం శ్రమిస్తూ, నిత్యం ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం పరితపించే ప్రజా నాయకుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆయన అభిమానులు , కాంగ్రెస్ నాయకులు తన సొంత గృహం నందు కేక్ కట్ చేసి సంబరాలు చేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి మండల్ సింగల్ విండో అధ్యక్షుడు సహదేవుడు, గోపాల్ పేట్ మండల అధ్యక్షుడు నరహరి,వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, ఎత్తం చరణ్ రాజ్, సీనియర్ నాయకులు మన్యం యాదవ్, ద్వార పోగు వెంకటేష్ బాబు, సిరివాటిసురేష్, నందిమల్ల రామ్, యుగంధర్ రెడ్డి, రామ్ జి నాయక్, సత్యం, కర్నాకర్ రెడ్డి, బాల్ రాజు, శ్రీను, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం

- 94 శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కలు
- ప్రజాప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది సమిష్టి కృషి

**టీ మీడియా,జూన్28,సింగరేణి(కారేపల్లి):**



ఖమ్మం జిల్లా సింగరేణి మండల వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయింది.ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించే కార్యక్రమంలో ప్రజలు విశేషంగా స్పందించడంతో మండలంలో లక్ష్యంగా నిర్దేశించిన 5,069 మంది చిన్నారుల్లో 4,748 మందికి పోలియో చుక్కలు వేసి 94 శాతం లక్ష్యాన్ని సాధించారు.ఈ సందర్భంగా కార్యక్రమ అధికారి డాక్టర్ మోత్య బల్లునగర్లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.అనంతరం సింగరేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,కారేపల్లి కూడలిలో ఏర్పాటు చేసిన రవాణా పోలియో కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.మిగిలిన చిన్నారులకు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయడం ద్వారా వంద శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని ఆరోగ్య సిబ్బందికి ఆదేశించారు.మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు,ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించారు.ప్రజలు కూడా స్వచ్ఛందంగా చిన్నారులను పోలియో కేంద్రాలకు తీసుకురావడంతో కార్యక్రమం విజయవంతమైంది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సురేష్, పర్యవేక్షకుడు నరసింహారావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్,సింగరేణి సర్పంచ్ మెదరి.వీర ప్రతాప్ (టోనీ),ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ సిబ్బంది,వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యాలయం సేవా సంకల్ప కేంద్రాలు

**టీ మీడియా, జూన్ 28, వనపర్తి బ్యూరో :**



తెలంగాణలో 9 నూతన జిల్లా కార్యాలయాల ప్రారంభం అందులో వనపర్తి జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా కార్యాలయం జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ చేతుల మీదుగా వర్చువల్ ప్రారంభించి మాట్లాడుతూ పార్టీ చరిత్రలో ఒక విశిష్ట మైలురాయిగా నిలిచిందని పేర్కొన్నారు.నూతన కార్యాలయం కేవలం పరిపాలనా కేంద్రాలుగా మాత్రమే కాకుండా, పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేసే సేవా సంకల్ప కేంద్రం, కార్యకర్తలకు శిక్షణా వేదికలుగా, ప్రజాసేవకు మార్గదర్శక కేంద్ర నిలవనున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి కర్ణం పర్ణిత,రాష్ట్ర నాయకులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి,సుబ్బిరెడ్డి రెడ్డి వెంకట్ రెడ్డి,శ్రీశైలం,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెంటం పల్లి పురుషోత్తం,కేతూరి బుడ్డన్న, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అనుజ్ఞా రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు,శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిళా మోర్చా అలివేలు,మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ, కుమారస్వామి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భాశెట్టి శ్రీనివాసులు,బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్,17వ వార్డ్ కౌన్సిలర్ నిర్మల,26వ వార్డు కౌన్సిలర్ విజయ్, జిల్లా కార్యదర్శి కాటమోని కృష్ణ గౌడ్,ఎస్సీ మోర్చా నాయకులు కుమార్,జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్,ఐటీ సెల్ కన్వీనర్ ఆంజనేయులు, జిల్లాల మండల పట్టణ బూత్ సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు విత్తన మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- ఆధునిక వ్యవసాయ సాంకేతికతను రైతులు అందిపుచ్చుకోవాలి: ఏడీఏ

**టీ మీడియా,జూన్28,సింగరేణి(కారేపల్లి):**



రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతికతను అందిపుచ్చుకొని అధిక దిగుబడులు సాధించాలని వైరా డివిజన్ వ్యవసాయ శాఖ ఏడీఏ సూచించారు.ఆదివారం కారేపల్లి మండలం గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ఒడ్డుగూడెం,గాదెపాడు గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ఈ నెల 29న(సోమవారం) నిర్వహించే రైతు విత్తన మేళాను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.విత్తన మేళాలో అధిక దిగుబడినిచ్చే వంగడాలు,ఆధునిక సాగు విధానాలు,వ్యవసాయ యాంత్రీకరణ,డ్రోన్ల ద్వారా పంటల నిర్వహణ,నూతన వ్యవసాయ పరికరాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు.రైతులు తప్పకుండా పాల్గొని నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.అనంతరం సింగరేణి ఎంపీడీవో బి.పద్మ,డ్వాక్రా మహిళా సమాఖ్య సీసీ జయపాల్ ఆధ్వర్యంలో వీవోఏ డ్వాక్రా మహిళలకు బొట్టు పెట్టి ఈ నెల 30న నిర్వహించే మహిళల సభకు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగరేణి మండల వ్యవసాయ అధికారి (ఏవో) బట్టు అశోక్ కుమార్,ఏఈఓలు, గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్, గ్రామ పెద్దలు, రైతులు, మహిళా రైతులు, జీపీఓ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం

**టీ మీడియా, జూన్ 28 ,పెబ్బేరు :**



వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని ఆయన సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఐదేళ్ల లోపు వయసున్న ప్రతి ఒక్క చిన్నారికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు గతంలో పోలియో మహమ్మారి వల్ల ఎంతోమంది చిన్నారులు అంగవైకల్యానికి గురయ్యారని ఆ పరిస్థితి మళ్లీ రాకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తోందని చెప్పారు మున్సిపాలిటీ పరిధిలో ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేసుకోకుండా ఉండిపోకూడదని వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఆశా వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు మొదటి రోజు కేంద్రాలకు రాలేని వారి కోసం రేపు ఎల్లుండి సిబ్బంది ఇంటింటికీ తిరిగి చుక్కల మందు వేస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వెంకటేష్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి స్థానిక కౌన్సిలర్లు పర్వీన్ షకీల్ సౌజన్య దిలీప్ రెడ్డి హరి శంకర్ నాయుడు మన్యం వైద్యాధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 14 గ్రామాలకు 2 రాష్ట్రాల్లో ఓటు హక్కు

- 'సర్'కు స్థానికుల ససేమిరా

**టీ మీడియా,జూన్28, భీం :**



ఒక్కరికి ఒక్క ఓటు మాత్రమే ఉండాలి. రెండేసి ఓట్లు అసలే ఉండకూడదు. ఒకవేళ ఉంటే అలాంటి వాటిని తొలగించాల్సిందే అంటూ సర్ ప్రక్రియ మొదలైంది. రాష్ట్రంలో ఈ నెల 25న ప్రారంభమైన ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే నిర్వహణకు కుమురం భీం జిల్లా కెరమెరి మండలంలోని 14 గ్రామాల్లో ప్రతిష్టంభన ఎదురవుతోంది. ఈ సమస్యను ఎలా పరిష్కరించాలో అర్థంకాక అధికార యంత్రాంగం తర్జనభర్జన పడుతోంది. నాలుగున్నర దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ వివాదం ఇప్పటి సర్ సర్వేతో పరిష్కారమవుతుందా? లేక పాత ఇబ్బందులే పునరావృతమవుతాయా? ఇలాంటి అనేక ప్రశ్నలకు ఎస్?ఐఆర్ తావిస్తోంది.

**భాషా ప్రయుక్త రాష్ట్రాల విభజనలో తలెత్తిన సమస్య**

రాష్ట్రంలో ప్రస్తుతం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని 14 గ్రామాలు ఒకప్పుడు ఒకే గొడుగు కింద నిజాం ఏలుబడిలో ఉండేవి. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు సమయంలో విభజన సమస్య తలెత్తింది. భౌగోళికంగా, సాంస్కృతిక అంశాల ఆధారంగా 48 శాతం ఆంధ్రప్రదేశ్కు, మహారాష్ట్రకు 52 శాతం అనుకూలంగా ఉన్నట్లు వెల్లడైనప్పటికీ, భూభాగం మాత్రం ఆంధ్రప్రదేశ్లోకే వస్తుందనే కారణంతో ఆ గ్రామాలను ఏ రాష్ట్ర పరిధిలో చేర్చలేదు. తర్వాత 1960లో అవతరించిన మహారాష్ట్ర సరిహద్దులోని 14 గ్రామాలను చంద్రపూర్ జిల్లా జివితి తాలూకాలో చేర్చుకోగా, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది.
పైగా ఆర్టికల్ 3 ప్రకారం వివాదాస్పద గ్రామాలన్నీ ఆంధ్రప్రదేశ్లోకే వస్తాయని 1978లో తేల్చటంతో రెండు రాష్ట్రాల వివాదాస్పద సమస్యగా తయారైంది. తర్వాత 1983లో కేకే నాయుడు కమిటీ, 1996లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సైతం వివాదాస్పద గ్రామాలన్నీ తెలుగు రాష్ట్రం పరిధిలోకే వస్తాయని తేల్చగా, మహారాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం చెప్పింది. సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అలా ఆ సమస్య నానుతుండగానే 1960-70 దశకం మధ్యన తొలుత మహారాష్ట్ర, తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆ గ్రామాల్లో ఎవరికి వారు ఎన్నికలు నిర్వహించుకోవటంతో సమస్య జటిలమైందే తప్పా, పరిష్కారం కాలేదు.

**రెండేసి ఓటు హక్కులతో జిల్లా సరిహద్దు గ్రామస్థులు**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సమయంలోనూ ఈ వివాదం పరిష్కారం కాలేదు. ఇప్పటికీ 14 గ్రామాల్లో ప్రతి ఒక్క ఓటరుకు రెండేసి ఓట్లు అంటే తెలంగాణ, మహారాష్ట్ర తరపున ఓటు హక్కు ఉంది. ప్రతి గ్రామానికి ఇరు రాష్ట్రాల తరపున సర్పంచి మొదలుకొని ముఖ్యమంత్రి వరకు, గ్రామ కార్యదర్శి మొదలుకొని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వరకు ఇద్దరేసి ప్రజా ప్రతినిధులు, ఇద్దరేసి అధికారుల ప్రాతినిధ్యం ఉంది. తాజాగా ఎస్?ఐఆర్ సర్వే కోసం ప్రభుత్వ సిబ్బంది ఆ గ్రామాలకు వెళ్తే వివరాలు చెప్పటానికి ఎవరూ ముందుకు రాలేదు. 'తమ సమస్యను తీర్చడం లేదు, తమ గోడు వినడం లేదు. కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు రావడం, ఆ తర్వాత మర్చిపోవడం మినహా మాకు ఒరిగిందేమీ లేద'నే ఆవేదన వ్యక్తం చేయడంతో సర్వే కోసం వెళ్లిన సిబ్బంది వెనుదిరగాల్సి వచ్చింది. రాష్ట్రమంతటా ఎస్?ఆర్?ఆర్ సర్వేపై అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసినప్పటికీ, సరిహద్దు ప్రాంతాల్లో ఏం చేయలేని పరిస్థితి నెలకొంది. ఒక్కరికి ఒకే ఓటు ఉండాలనే నిబంధన ఇక ఏమవుతుందనేది ప్రాధాన్యతాంశంగా మారుతోంది.

## ఓటులను హరించే చర్యలను విరమించాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు

**టీ మీడియా, జూన్ 28 పెబ్బేరు:**




భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు పెబ్బేరు పట్టణ కేంద్రంలోనీ ఫంక్షన్ హాల్ లో 28 29 30 తేదీలలో శిక్షణ తరగతులు ప్రారంభ సూచికంగా పార్టీ జెండాను పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్ జెండా ఎగరవేయడం జరిగింది. అమరవీరుల చిత్రపటానికి నాయకులు కార్యకర్తలు పూలదండలు వేసి నివాళులర్పించడం జరిగింది. సిపిఎం రాష్ట్ర నాయకులు భూపాల్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమం పేరుతో కోట్లాది మంది పేదలు వలస కార్మికులు గిరిజనులు దళితులు మైనారిటీలు అట్టడుగు వర్గాల ఓటు హక్కులు ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడిందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల జాబితాల్లో పేర్ల సవరణ కొత్త ఓటర్ల నమోదు మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్ల తొలగింపు వంటి ప్రక్రియలు పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు ప్రస్తుతం అమలు చేస్తున్న ఎస్ ఐ ఆర్ విధానం అనేక సందేహాలకు తావిస్తోందని అన్నారు.దేశంలోని పలు రాష్ట్రాలలో ప్రతిపక్ష పార్టీలు ప్రజాస్వామ్య శక్తులు ఈ ప్రక్రియలో అక్రమాలు జరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ భూపాల్ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జబ్బార్ డి బాల్ రెడ్డి మండ్ల రాజు జిఎస్ గోపి పెబ్బేరు మండల కార్యదర్శి బాలయ్య పార్టీ సీనియర్ నాయకులు మహమూద్ జిల్లా నాయకులు వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్ మదన్ గోపాల్ దీన్నే సర్పంచ్ దొడ్ల కవిత రేమద్దుల సర్పంచ్ ఆర్ నిరంజన్ తెల్ల రాళ్లపల్లి సర్పంచ్ జమ్ములయ్య మండల నాయకులు భాస్కర్ దేవన్న ఉషన్న పెద్దకాజా సభ్యులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్

**--సౌమ్య రఘు యాదవ్**



**టీ మీడియా, జూన్ 28, వనపర్తి బ్యూరో :** మున్సిపల్ ఎన్నికల్లో వార్డులో పుట్టిన ప్రతి ఆడబిడ్డకి తన సొంతంగా మహాలక్ష్మి కానుక అందజేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం మన వార్డు సభ్యులైన చంద్రకళ నాగన్న కోడలు అయినా నరేష్ శ్రీలత ఆడబిడ్డకు జన్మించింది.కౌన్సిలర్ సౌమ్య రఘు యాదవ్ వారి ఇంటికి వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలియజేసి చంద్రకళ నాగన్న మనుమరాలకు 5001/- మహాలక్ష్మి కానుక అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సౌమ్య రఘు యాదవ్, వార్డు సభ్యులు, రఘు మిత్ర బృందం పాల్గొన్నారు.

## ఉద్యోగ విజేతలకు ఘన సన్మానం



**టీ మీడియా, జూన్ 28, వనపర్తి బ్యూరో :** కొత్తకోట పట్టణం లోని 14వ వార్డుకు చెందిన కే.సింధుజ, ఎన్.బి.కాంచన నర్సింగ్ ఆఫీసర్లుగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా వారిని జే.ఎస్.రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు అభినందిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని అందించి శాలువాతో ఘన సన్మానం చేశారు.నిరాశ చెందకుండా పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించిన వీరిని యువత ఆదర్శంగా తీసుకోవాలని జె.ఎస్.ఆర్. ఫౌండేషన్ నిర్వాహకులు అన్నారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఉపాధ్యాయులు జే.భక్తరాజు,జే.అమృతరాజు, జే.మహిమరాజు,జే సతీష్ రాజు, పి.శేఖర్,జే.కర్ణ కుమార్,జే.శేషన్,కే.దేవదానం,జే.వీ.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మపరిశీలన చేసుకోవాలి

- పాకిస్థాన్కు భారత్ స్ట్రాంగ్ కౌంటర్



**టీ మీడియా, జూన్ 28, ఢిల్లీ బ్యూరో :** పాకిస్థాన్లోని కరాచీలో జరిగిన ఉగ్రదాడి వెనుక భారత్ హస్తం ఉందంటూ పాకిస్థాన్ చేసిన ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. ఇతర దేశాలపై వేలెత్తి చూపే బదులు, పాకిస్థాన్ తన భూభాగంలో పెరిగిపోతున్న ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.మీడియా ప్రశ్నలకు స్పందించిన రణధీర్ జైస్వాల్, కరాచీ ఘటనకు సంబంధించి భారత్పై పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని అన్నారు.




## 1న ధర్నాలు నిరసనలను విజయవంతం చేయండి

**టీ మీడియా, జూన్ 28 పెబ్బేరు:**
తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు యస్ అజయ్ పిలుపు పెబ్బేరులో నిర్వహించిన వీలేకరుల సమావేశం లొ ఆయన మాట్లాడుతు వ్యవసాయకూలీల రేట్లు పెంచే విధంగా పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి చట్టం అమలు చేయాల వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పాత విధానాన్ని అమలు చేయాలి గ్రామీణ ప్రాంత ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించాలి పట్టణ ప్రాంత వాసులకు కూడా ఉపాధి కల్పించాలి కేంద్రం 90శాతం రాష్ట్రశీ10 శాతం పాత పద్ధతి లోనే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు ఏడాది లొ రెండు నెలలు ఉపాధి పనులు బందు పెట్టాలన్న కొత్త నిబంధనలు రద్దు చేయాలనీ కోరారు రోజువారి వేతనం 600 రూపాయలు చెల్లించాలి వ్యవసాయ కార్మిక సంఘం తరఫున ఈ జిల్లాలో పనిచేస్తున్నటువంటి ఉపాధి హామీ కూలీలు వ్యవసాయ కూలీలు ఈ నెల 1 వ తేది న వనపర్తి జిల్లా లోని మండలకేంద్రాలల్లో గ్రామాల్లో తలపెట్టిన ధర్నా నిరసన కార్యక్రమలను ఈ జిల్లాలో ఉన్నటువంటి గ్రామీణ ప్రాంత ఉపాధి హామీ కూలీలు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం పిలుపునివ్వడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మికజిల్లా ఉపాధ్యక్షులు దేవన్న రెమద్దుల సర్పంచ్ నిరంజన్ వి వెంకటయ్య మహబూబ్ పాషా జయరాములు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పోలీస్ ప్రవేశ పరీక్షల ఉచిత శిక్షణ

**టీ మీడియా, జూన్ 28, వనపర్తి బ్యూరో :**



పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పి,మధుకర్ స్వామి డిసిపి సారథ్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ నియామక శిక్షణ అందించేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్షలు ఆదివారం విజయవంతంగా జరిగాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 47 పరీక్షా కేంద్రాల్లో, అలాగే ఉమ్మడి పాలమూరు జిల్లాలో 4 కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహించగా, వనపర్తి జిల్లా కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పరీక్షకు సుమారు 242 మంది అభ్యర్థులు హాజరయ్యారు.ఈ ప్రవేశ పరీక్షలో మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి వారికి నాలుగు నెలల పాటు పూర్తిగా ఉచితంగా పోలీస్ నియామక శిక్షణ అందించనున్నట్లు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ తెలిపారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్,సాహితి కళావేదిక అధ్యక్షులు శంకర్ గౌడ్, సత్తార్ , శివలింగం, రమేష్, ఉప్పరి తిరుమలేష్, కంద్రెని వెంకటేష్, బి. రాము.పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ మాట్లాడుతూ, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్స్ కాలేజ్ ఫర్ కాంపిటీటివ్ ఎగ్జామ్ ప్రతినిధులు, విద్యావేత్తలు, స్వచ్ఛంద కార్యకర్తలు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేసిన వార్డ్ కౌన్సిలర్

**టీ మీడియా, జూన్ 28, వనపర్తి బ్యూరో :**




వనపర్తి జిల్లా కేంద్రంలో పోలియో చుక్కలు 22వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఏర్ల అరుణ మెకానిక్ శ్రీను చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. తమ స్థానిక ప్రాంతాలలో పల్స్ పోలియో కార్యక్రమాలను ప్రారంభించి, పిల్లలకు స్వయంగా పోలియో చుక్కలు వేయడం ద్వారా అవగాహన కల్పించారు. గతంలో పోలియో చుక్కలు వేయించినప్పటికీ, ప్రతి డ్రైవ్లోనూ పిల్లలకు తప్పకుండా చుక్కలు వేయించాలి. ఇది పిల్లలలో రోగనిరోధక శక్తిని పెంపొందించి, పోలియో వ్యాధిని నివారిస్తుంది అని కౌన్సిలర్ ఏర్ల అరుణ మెకానిక్ శ్రీను తెలిపారు.

## చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు

**టీ మీడియా, జూన్ 28, వనపర్తి బ్యూరో :**



వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో 21వ వార్డు హరిజనవాడ కర్రెమ్మ గుడి కమిటీ హాల్ దగ్గర పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు చేస్తున్న వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి సమీపంలోని పోలియో కేంద్రంలో రెండు చుక్కల పోలియో మందు వేయించాలి. ఇప్పటికే సాధారణ టీకాలు తీసుకున్న పిల్లలకు కూడా పోలియో చుక్కలు తప్పనిసరి.ప్రతి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై, పోలియో రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ డి పీరమ్మ, అంగన్వాడీ టీచర్ డి లక్ష్మి, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.